అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 100 | ఆదివారం 10-10-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

కేంద్ర ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలి



- తొలగించిన ఓటర్లపై సమగ్ర విచారణ జరపాలి
- ఫారం-7 దరఖాస్తులు, ఈవీఎంలపై అనుమానాలను నివృత్తి చేయాలి
- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్

2లో

రవాణా శాఖ సేవల్లో సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు

- వాహన్, సారథి పోర్టల్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్
- ప్రజల ఫిర్యాదుల స్వీకరణకు 24 గంటల సేవలు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి, సత్యదీపిక ఉదయం

వాహన్, సారథి పారివాహన్ పోర్టళ్ల ద్వారా రవాణా శాఖ సేవలు పొందుతున్న ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. పోర్టల్ లో వాహన యాజమాన్య బదిలీ, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, ఆధార్ వివరాల సరిపోలిక, హెచ్ఎస్ఆర్పీ వివరాల నమోదు, సర్వర్ నెమ్మదిగా పనిచేయడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖతో సమన్వయం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మిగతా 2లో

34 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలకు చంద్రబాబు దగా



-అమలుకు చట్ట సవరణ చేయాలని చంద్రబాబుకు తెలియదా..?
-బీసీలు అమాయకులనే రిజర్వేషన్ల పేరుతో బాబు రాజకీయాలు
-చంద్రబాబు గారిడీని గుర్తించి తగిన బుద్ధి చెప్పాల్సిందే
-శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ

2లో

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి



2లో

- కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టి ప్రజా అవసరాలకు వినియోగించాలి
- వైద్యం, విద్య, తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- దిశ కమిటీ సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

జనగణన రెండో దశను ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి

- ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి జనగణనలో నమోదు కావాలి
- ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని జనగణన పరిధిలోకి తీసుకురావాలి
- భారత రిజిస్ట్రార్ జనరల్ ఉ జనగణన కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్



2లో

పార్టీ పరంగా బీసీలకు న్యాయం చేస్తాం



- రిజర్వేషన్లను అడ్డుకునేందుకే గొడ్డలి పార్టీ పిటిషన్లు
- రైతులు హలాన్ని పట్టుకోవాలి అర్జీలు కాదు
- రాజముద్రతో భూమికి భరోసా కల్పించాం
- ఇప్పటికి 40.58 లక్షల పాస్ పుస్తకాల పంపిణీ
- 16.48 లక్షల ఎకరాలు 22ఏ జాబితా నుంచి తొలగింపు
- కొండపిలో 2,915 ఎకరాల గర్భకండ్రిక భూ సమస్యల పరిష్కారం
- ప్రకాశం జిల్లా మీ భూమి-మీహక్కు బహిరంగ సభలో సీఎం చంద్రబాబు

కొండపి, సత్యదీపిక ఉదయం

రైతులు హలం పట్టుకుని పొలానికి వెళ్లాలే తప్ప.. భూమి సమస్యల పరిష్కారం కోసం అర్జీలు పట్టుకుని అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భూమి రైతుదేనని, దానిపై హక్కు కూడా రైతుదేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో హక్కులను పరిరక్షించేందుకు రీసర్వే ప్రక్రియను చేపట్టామని తెలిపారు. రీసర్వే 2.0 అనంతరం రాజముద్రతో కూడిన పటిష్టమైన భద్రతా ఫీచర్లతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలనుపుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం నర్సింగోలులో శుక్రవారం నిర్వహించిన 'మీ భూమి--మీ హక్కు' గ్రామసభలో ఆయన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు.

మిగతా 2లో

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం

-సుప్రీంకోర్టులో చివరి వరకూ చిత్తశుద్ధితో న్యాయపోరాటం చేశాం
-కోర్టు తీర్పును గౌరవిస్తాం
-పార్టీపరంగా బీసీలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటాం
-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



పెనుకొండ/శ్రీసత్యసాయి, సత్యదీపిక ఉదయం

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కోసం చిట్టచివరి వరకూ, చిత్తశుద్ధితో న్యాయపోరాటం చేశామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని, పార్టీ పరంగా వర్తింపజేస్తామని స్పష్టంచేశారు. బీసీలు రాజకీయంగా ఎదగడం జగన్ కు ఇష్టం లేదని, అందుకే ఆయన హైకోర్టులో కేసులు వేసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నారని మండిపడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా గుర్తింపు లభించేలా టీడీపీ ప్రభుత్వాలు కృషి చేస్తూ వస్తున్నా యన్నారు. 1987లో మొట్టమొదటి సారిగా స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లను అన్న ఎన్టీఆర్ అందజేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

- మిగతా 2లో పేజీలో

జనగణన రెండో దశను ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి

అమరావతి, జనగణన రెండో దశ అయిన జనాభా గణనను అత్యంత నాణ్యతతో, ఖచ్చితత్వంతో, నిర్ణీత కాలవ్యవధిలో విజయవంతంగా నిర్వహించాలని భారత రిజిస్ట్రార్ జనరల్ ఉ జనగణన కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ప్రధాన జనాభా గణన అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని జనగణన పరిధిలోకి తీసుకురావాలని, ఎవరూ మినహాయింపుకు గురికాకుండా పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. శుక్రవారం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నిర్వహించిన 'జనగణన--2027 జనాభా గణనపై రాష్ట్రస్థాయి ప్రధాన జనగణన అధికారుల సదస్సు'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జనగణన మొదటి దశ అయిన గృహాల జాబితా తయారీ, గృహ గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జనగణన అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టి కృషితో ఈ ప్రక్రియను నిర్ణీత సమయంలో, నాణ్యతతో పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రెండో దశను కూడా విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం

1995లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారన్నారు.ఆనాటి నుంచి 2021 వరకూ బీసీలకు రిజర్వేషన్లు అమలవుతూ వస్తున్నాయన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి.. 10 శాతం మేర కోత విధించారన్నారు. దీనివల్ల బీసీలు చివరిసారిగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 16,800 పదవులు కోల్పోయారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు.

బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న జగన్:

బీసీలకు జనాభా ప్రాతిపదికన పదవులు దక్కాలన్నది సీఎంచంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరించాలని నిర్ణయించారన్నారు. బీసీలు రాజకీయంగా ఎదగడం ఇష్టంలేని జగన్ హైకోర్టుకెళ్లి బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిల్ దాఖలు చేశారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించామన్నారు. టీడీపీకి చెందిన కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు, రాష్ట్రానికి చెందిన మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో చర్చించారన్నారు. చిట్టచివరి వరకూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు చిత్తశుద్ధితో న్యాయ పోరాటం చేశామని మంత్రి సవిత వెల్లడించారు.

పార్టీ పరంగా బీసీలకు న్యాయం చేస్తాం



గత పాలనలో భూములకు భద్రత లేకుండా పోయిందని, ఆక్రమణలు, దందాలు, భూ వివాదాలతో రెవెన్యూ వ్యవస్థను దెబ్బతీశారని ముఖ్యమంత్రి విమర్శించారు. ప్రజల ఆస్తులపై ఫొటోలు వేసుకుని, సర్వే రాళ్లపై రాజకీయ నాయకుల బొమ్మలు పెట్టారని వ్యాఖ్యానించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో భూములపై వివాదాలు సృష్టించారని, అందుకే ఆ చట్టాన్ని రద్దు చేశామని తెలిపారు. గతంలో రాజకీయంగా వ్యతిరేకంగా ఉన్నవారి భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 16.48 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించామని వెల్లడించారు. కంగుంది, అమలాపురం, శెట్టిపల్లి తదితర ప్రాంతాల్లో వివాదాల్లో ఉన్న 41 వేల ఎకరాలకు విముక్తి కల్పించామని చెప్పారు. ప్రకాశం జిల్లాలో నాలుగు మండలాల్లోని 2,315 ఎకరాల గర్భ కండ్రిక భూముల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని వివరించారు. పట్టా దారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకే ప్రతినెలా ప్రజల ముందుకు వస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం సక్రమంగా పూర్తయ్యేంత వరకూ రైతుల వద్దకు వస్తూనే ఉంటానని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతోనే తాను స్వయంగా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నానన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 40.58 లక్షల పట్టా దారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశామని వెల్లడించారు. అక్టోబరులోనే 790 గ్రామాల్లో నాలుగు లక్షలకు పైగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. ఇంకా పంపిణీ చేయాల్సిన 51 లక్షల పాస్ పుస్తకాలకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని, అర్హులైన రైతులందరికీ అందిస్తామని చెప్పారు. చిట్టచివరి రైతు వరకూ పారదర్శకంగా హక్కు పత్రాలు అందించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

రూ.166 కోట్లతో పాలేరు రిజర్వాయర్:

ప్రకాశం జిల్లాలోని ప్రజలకు సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు పోతుల చెంచయ్య--పాలేరు రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. రూ.166.40 కోట్లతో రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. రిజర్వాయర్ ద్వారా 9,500 ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాల్లో 35 వేల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. పొన్నలూరు మండలం వేమూరుపాడు రహదారి, పాలేరు నదిపై వంతెన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశామని తెలిపారు. రూ.28 కోట్లతో ఈ పనులను పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని తీసుకొచ్చామని చంద్రబాబు చెప్పారు. ఆ ప్రాజెక్టు రెండో దశను కూడా పూర్తిచేసి అన్ని ప్రాంతాలకు సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. నీరు అందుబాటులోకి రాకుండానే రిబ్బన్లు కట్ చేయడం, ప్రాజెక్టులను జాతికి అంకితం చేసినట్లు ప్రచారం చేసుకోవడం తమ విధానం కాదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని 40 చిన్నా పెద్ద నదులను అనుసంధానించి నీటి గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వంశధార నుంచి పెన్నా వరకు నదుల అనుసంధానం జరిగితే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీటిని అందించవచ్చన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి



మేడ్చల్--మల్కాజ్‌గిరి, అక్టోబర్ 9

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ సూచించారు. మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల పనితీరు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, దిశ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార నాణ్యతను మెరుగుపరచాలి

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. పోషకాహార నాణ్యతపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారుల సంఖ్య తక్కువగా ఉన్న కేంద్రాలు, సరైన మౌలిక వసతులు లేని అంగన్‌వాడీ కేంద్రాలను అవసరాన్ని బట్టి స్థానిక కమ్యూనిటీ హాళ్లకు తరలించే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు.మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలో ప్రజాప్రతినిధుల దృష్టికి వచ్చే చిన్నపాటి సమస్యలను సాధ్యమైనంతవరకు సామరస్యపూర్వకంగా, చట్టబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలి

జిల్లాలో ప్రభుత్వ స్థలాలు, పార్కుల కోసం కేటాయించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఈటల రాజేందర్ కోరారు. గుర్తించిన ఖాళీ ప్రభుత్వ స్థలాలకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ప్రహరీ గోడలు నిర్మించాలని సూచించారు. ఆయా స్థలాలను పిల్లల పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలని పేర్కొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలి

హైదరాబాద్ అక్టోబర్ 09

కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. తొలగించిన ఓటర్లపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని స్పష్టం చేశారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఎన్నికల వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేయాల్సి ఉండగా, ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్ణయాలతో ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్లు సైతం 14 సందర్భాల్లో విభేదించారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాలే ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు తలెత్తడానికి కారణమవుతున్నాయని అన్నారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం ఓట్ల తొలగింపు విషయంలో అనుసరిస్తున్న విధానంపై రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక ప్రైవేటు సంస్థను ఉపయోగించుకుని పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించారని ఆరోపించారు.

గోదావరి-కావేరి లింక్‌పై కీలక ప్రతిపాదనలు!

చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ అందించిన సేవలను ప్రస్తావిస్తూ.. దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, సుపరిపాలనతో దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేసుకుని వికసిత్ భారత్ లక్ష్యం వైపు దేశాన్ని నడిపిస్తున్నారని చంద్రబాబు అభినందించారు.గోదావరి వరద జలాల్లో కొంత భాగాన్ని సమర్థంగా వినియోగించి దక్షిణాది రాష్ట్రాల నీటి అవసరాలను తీర్చేలా నదుల అనుసంధానంపై సాంకేతిక అధ్యయనం చేపట్టాలని చంద్రబాబు ప్రతిపాదించారు. గోదావరి--కావేరి అనుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రస్తుతం గోదావరి నుంచి సముద్రంలోకి భారీగా నీరు వెళ్లిపోతున్న నేపథ్యంలో ఈ నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించే మార్గాలను పరిశీలించాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు పురోగతి, నిర్మాణం, పునరావాస పనులపైనా చంద్రబాబు వివరాలు అందించారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాష్ట్రంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, దీనికి కేంద్రం ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ప్రధానిని కోరారు. 2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఘాట్లు, రహదారులు, పారిశుద్ధ్యం, భద్రత తదితర మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడి వ్యవసాయ రంగంపై ప్రభావం పడిందని చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. 2026 ఖరీఫ్ సీజన్‌లో 21 జిల్లాల్లోని 388 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు మధ్య సాధారణ వర్షపాతంతో పోలిస్తే 53.4 శాతం లోటు నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కరువు నివారణ, రైతులకు ఉపశమన చర్యల కోసం ప్రత్యేక కేంద్ర సాయం అందించాలని సీఎం కోరారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్, విశాఖ మెట్రో రైల్, బీచ్ కారిడార్ వంటి కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, ఆర్థిక సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. విశాఖ మెట్రో, బీచ్ కారిడార్ ప్రాజెక్టులకు ఆమోదం కోసం ప్రధాని వద్ద ప్రతిపాదనలు ఉంచనున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. అదే సమయంలో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, వ్యవసాయ రంగంలో కొత్త సంస్థల ఏర్పాటు, బాహ్య సహాయంతో అమలవుతున్న ప్రాజెక్టులకు కేంద్ర వాటా వంటి అంశాలపైనా సీఎం చర్చించారు.రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లిన ఈ భేటీలో.. ముఖ్యంగా నీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారంగా గోదావరి--కావేరి అనుసంధానానికి కేంద్రం నుంచి వచ్చే స్పందనపై ఆసక్తి నెలకొంది.

రవాణా శాఖ సేవల్లో సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజల ఫిర్యాదుల కోసం 24 గంటల కంట్రోల్ రూమ్: రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో 24 గంటలూ పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజలు ఫోన్ కాల్స్ లేదా వాట్సాప్ సందేశాల ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

కంట్రోల్ రూమ్ నంబర్: 9281607001

వాహన యాజమాన్య బదిలీ సమయంలో సంబంధిత ఆర్టీఏ కార్యాలయాన్ని ఎంపిక చేయడంలో ఎదురైన సమస్య పరిష్కారమైందని, ఆధార్ వివరాలు డ్రైవింగ్ లైసెన్స్ వివరాలతో సరిపోని వారు ఇతర అవసరమైన పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

వాహన ఫిట్‌నెస్ ప్రక్రియలో హెచ్‌ఎస్ఆర్‌పీ వివరాలు వాహన్ పోర్టల్‌లో కనిపించని పాత వాహనాల యజమానులు సంబంధిత ఆర్టీవో కార్యాలయాన్ని సంప్రదించి వివరాలను అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. కొత్తగా హెచ్‌ఎస్ఆర్‌పీ ప్లేట్లు అమర్చాల్సిన వాహనదారులు సంబంధిత వాహన తయారీ సంస్థ అధీకృత డీలర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

ఇంటి నుంచే లెర్నర్స్ లైసెన్స్ పరీక్ష:

ప్రజలకు మరింత సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు సెప్టెంబర్ 27 నుంచి ఇంటి నుంచే లెర్నర్స్ లైసెన్స్ పరీక్ష రాసే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. అక్టోబర్ 8 నాటికి ఈ సదుపాయం ద్వారా 2,620 మంది పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని, 138 మంది ఉత్తీర్ణులు కాలేదని వెల్లడించారు.

రవాణా శాఖ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సాంకేతిక సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

34 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలకు చంద్రబాబు దగా

విజయనగరం,, రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తామని 34 శాతం రిజర్వేషన్ల పేరుతో హామీ ఇచ్చి ఇప్పుడు వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి మోసానికి గురి చేశారని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. బీసీలకు నిజంగా న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, డబుల్ ఇంజిన్ సర్కారుగా చెప్పుకునే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రాజ్యాంగ సవరణ చేయించాలని ఆయన చంద్రబాబుకు సవాల్ చేసారు. అంతేకానీ కోర్టుల్లో నిలబడవని తెలిసి కూడా మభ్య పెట్టేలా నిర్ణయాలు తీసుకుని బీసీ వర్గాలను దగా చేయడం సరికాదని స్పష్టం చేశారు. విజయనగరంలోని జిల్లా వైఎస్సార్ సీపీసత్యనారాయణ మాట్లాడుతూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల నిర్ణయం న్యాయపరంగా నిలబడుతుందా లేదా అనే విషయాన్ని ముందుగానే ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై లేదా అని ప్రశ్నించారు.

విలేకరుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను తీసుకురావాలి.

-- కడియం ప్రెస్ క్లబ్ సభ్యులు



కడియం అక్టోబర్09(సత్య దీపిక ఉదయం స్టాఫ్ రిపోర్టర్):
కడియం : విలేకరుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని, ఆ చట్టాలను కఠినంగా అమలు చేయాలని కడియం ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. డి పట్టా భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వరుస కథనాలు రాసిన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండల ప్రజాశక్తి విలేకరి సిగిరెడ్డి రమేష్ పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం "కడియం ప్రెస్ క్లబ్" సభ్యులు కడియం పోలీస్ స్టేషన్ మరియు తహసిల్దార్ కార్యాలయాలలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులపై దాడులకు పాల్పడిన నిందితులను తక్షణమే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. విలేకరులు భయపడకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించే విధంగా ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ పూర్తి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడియం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిక్కాల సూరిబాబు, కార్యవర్గ సభ్యులు దూడల అర్జున్, శెట్టి పోసిబాబు, అన్నందేవుల సూర్యచంద్రరావు, కొప్పిశెట్టి సుబ్రహ్మణ్యం, పాలగుమ్మి శేషగిరి, బొమ్మిరెడ్డి బ్రహ్మాజీ, పళ్ళ వెంకటగిరి, యడ్ల నరేష్, కొప్పాక రమణ, అడ్డగల దుర్గా ప్రకాష్, అడ్డగళ్ల రామలింగేశ్వర స్వామి, జంగం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొనిదల పవన్ కల్యాణ్ శిలాపకం పై ఉన్న పోటోను ధ్వంసంచేసినదుండగులు



అమలాపురం అక్టోబర్ 9(సత్యదీపిక ఉదయం జిల్లా ప్రతినిధి)
అమలాపురం పురపాలక సంఘం పరిదిలోని 10 వ వార్డులో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నివసిస్తున్న రోడ్డు ఇంటికి అతీసమీపంలో సుమలత ఐటిఐ కాలేజ్ దగ్గరలో ఉన్న పవన్ కల్యాణ్ చంద్రబాబు నాయుడు అయితా బత్తుల ఆనందరావు శిలాఫలకంపై ఉన్న అందరిని వదిలేసి ఒక్క పవన్ కళ్యాణ్ ను మాత్రమే టార్గెట్ చేసి అతని పోటోను ధ్వంసం చేసారు దీనిపై స్పందించిన జనసేన యువ నాయుకుడు పిండి రాజ తనదైన శైలిలో స్పదించారు తను పోలీసులుకు కంప్లైంట్ చేస్తాను అని దోషులను తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని మరొకసారి ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని విజ్ఞప్తిచేసారు మరియు జనసేన నాయకులు నల్ల శ్రీధర్ కూడ త్రీవంగా ఖండించారు ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా ప్రజలు పోలీసులు తక్షణమే స్పందించి దోషులు ఎంతటి వారైన కఠినంగా శిక్షించాలని కోరారు

భవానీ మాల దుస్తులతో వచ్చిన విద్యార్థులను అడ్డుకున్న స్కూల్ యాజమాన్యం.. గంగవరంలో ఉద్రిక్తత.



సత్య దీపిక ఉదయం విలేకరి అక్టోబర్ 09:అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం గంగవరం గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. భవానీ మాల దుస్తులు ధరించి పాఠశాలకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అడ్డుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.పాఠశాల యూనిఫామ్‌లో వస్తేనే అనుమతిస్తామని యాజమాన్యం చెప్పడంతో వివాదం మొదలైనట్లు సమాచారం. తమ పిల్లలను భవానీ మాల దుస్తులతో వచ్చినందుకు అవమానించారని ఆరోపిస్తూ విద్యార్థుల కుటుంబ సభ్యులు, భవానీ దీక్షాదారులు పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు.విద్యార్థులకు మద్దతుగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భవానీలు పాఠశాల వద్దకు చేరుకుని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.అనంతరం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ భవానీలు ఎంఈఓ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భవానీ దీక్షాదారులు ఫోన్ ద్వారా డీఈఓ, డీవైఈఓలకు ఫిర్యాదు చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు
ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు స్పందించి, వాస్తవాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు కోరుతున్నారు.

తండ్రిగా గర్వపడుతున్నా.. శిరీషను చూసి ఆనందిస్తున్నా!

- ఎర్రన్నాయుడు నాడు.. శిరీష నేడు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు
- కుమార్తెపై మాజీ మంత్రి గౌతు శివాజీ భావోద్వేగ వ్యాఖ్యలు.. కంటతడి పెట్టిన ఎమ్మెల్యే గౌతు శిరీష
- విమర్శకులపై వ్యంగ్యాస్త్రాలు.. నిజం రాస్తే తల పగిలిపోద్ది.. చెయ్యి విరిగిపోద్ది అంటూ వ్యాఖ్యలు

పలాస అక్టోబర్ 09 (సత్య దీపిక ఉదయం బ్యూరో శంకర్): తన కుమార్తె, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందడం పట్ల మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ హర్షం వ్యక్తం చేశారు. గతంలో తాను, దివంగత నేత ఎర్రన్నాయుడు స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు తన కుమార్తె శిరీష కూడా అదే స్థాయిలో ప్రజల ఆదరణ పొందుతుండటం తండ్రిగా తనకు ఎంతో గర్వకారణమని భావోద్వేగంగా పేర్కొన్నారు.శ్రీకాకుళం జిల్లా పలాసలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ సభలో శివాజీ



మాట్లాడుతూ.. ఇన్నాళ్లూ కుమార్తె సాధిస్తున్న విజయాలను చూసి సంతోషించానని, ఇప్పుడు ఆమె ఎదుగుదలను చూసి తండ్రిగా గర్వపడుతున్నానని వ్యాఖ్యానించారు. శివాజీ మాటలకు భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే గౌతు శిరీష కంటతడి పెట్టారు. ఈ ఘటన సభలో ఉన్నవారిని ఆకట్టుకుంది.
మరోవైపు, తమ కుటుంబంపై విమర్శలు చేస్తున్న వారిపైనా శివాజీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వాస్తవాలను ఉన్నది ఉన్నట్లు రాయలేని పరిస్థితులు ఉన్నాయంటూ విమర్శించారు. నిజం రాస్తే తల పగిలిపోతుందని, చెయ్యి విరిగిపోతుందని భయపడి కొందరు వక్రీకరించి రాస్తున్నారంటూ వ్యాఖ్యాని ంచారు. అలాంటి విమర్శలను పట్టించుకోకపోయినా,



ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.
గతంలో అభివృద్ధిపై చర్చకు సిద్ధమని, ప్రభుత్వ ఉత్తర్వులతో సహా వాస్తవాలను ప్రజల ముందుంచుతామని సవాల్ చేసినప్పటికీ ప్రత్యర్థులు ముందుకు రావడం లేదని శివాజీ అన్నారు. చర్చకు నేరుగా రాకుండా ఇతరులను పంపిస్తూ తప్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏం జరిగినా వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్తే కచ్చితంగా ఫలితాలు ఉంటాయని పార్టీ నాయకులు, కార్యకర్తలకు హితవు పలికారు.

కృష్ణునిపాలెంలో 2 నూతన పాఠశాలలను , వాటర్ హెడ్ ట్యాంకును ప్రారంభించిన, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ:

గోకవరం, అక్టోబర్ 9, (సత్య దీపిక ఉదయం విలేఖరి) : సమాజానికి విద్యాలయాలే దేవాలయాలని, గ్రామీణ ప్రాంతాలకు మారుమూల పల్లెలకు విద్యాభివృద్ధి తో పాటు త్రాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్,టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు.గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామ పంచాయతీలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు చిన్నూరులో రూ.11 లక్షల వ్యయంతో నూతన భవనాన్ని,వెంకటాపురం గ్రామంలో రూ.11 లక్షల వ్యయంతో కూడిన నూతన పాఠశాల భవనంను, కొత్తూరు గ్రామంలో రూ.17.20 లక్షల వ్యయంతో కూడిన వాటర్ హెడ్ ట్యాంకును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. గ్రామంలో విద్యాభివృద్ధితో పాటు ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాలు స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాల అభివృద్ధికి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు . విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు.నూతన పాఠశాల అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు విద్యా సౌకర్యాలు మెరుగుపడనున్నాయని, వాటర్ ట్యాంకు ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాకు ఉపయోగం కలగనుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము,సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు,



ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్ కొత్త కొండబాబు, స్టేట్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జనపరెడ్డి బాబు,మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపూరు గ్రామం లో రైతులకు పశువుల దాణా మరియు పశువులకు ఉచిత మందులు పంపిణీ.ఎ.ఎమ్.సి.చైర్మన్ వైస్ చైర్మన్,డైరెక్టర్లు.



కాకినాడ రూరల్ , (సత్య దీపిక ఉదయం) అక్టోబర్ 9 :కాకినాడ రూరల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంతం నానాజీ మార్గదర్శకత్వంలో చైర్మన్ మాసుమేను మంగ గంగయ్యలి అధ్యక్షతన రేపూరు గ్రామంలో జనసేన నాయకులు ముమ్మిడి వెంకటేష్ (బుజ్జి), నక్కా శ్రీనివాసరావు చొరవతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించబడింది.వైస్ చైర్మన్,డైరెక్టర్లు చేతుల మీదుగా రైతులకు పశువుల దాణా మరియు పశు వులకు ఉచిత మందులు పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమంలో రేపూరు గ్రామం మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులు, పశు పోషణదారులకు చెందిన సుమారు 80 పశువులకు అవసరమైన మేర వైద్య పరీక్షలు నిర్వంచి మందులు మరియు 25 మంది రైతులకు పశువుల దాణా ను అందించారు.
ఈ సందర్భంగా చైర్మన్ మాసుమేను మంగ గంగయ్య మాట్లాడుతూ స్థానిక కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ టిడిపి ఇంచార్జీ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి సమిష్టి కృషితో
కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్ టి.ఆర్ రైతు భరోసా, పంట బీమా మరియు ఇటువంటి ఉచిత పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు, పశు పోషణదారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.
అలాగే వైస్ చైర్మన్, డైరెక్టర్లు మాట్లాడుతూ గత వైయస్ఆర్సిపి ప్రభుత్వం లో గోకులం అనే పథకం ద్వారా నిర్మించిన పశువుల షెడ్ ల ఖర్చును విడుదల చేయకుండా ఇబ్బంది పడిన రైతుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరితగతిన ఆ డబ్బులను కూడా లిఎమ్మెల్యే పంతం నానాజీ చొరవతో వారి ఖాతాలో జమ అయ్యేలా సహకరిస్తామని తెలియచేశారు. అలాగే కార్యక్రమాన్ని జయప్రదం చేసిన రేపూరు గ్రామానికి చెందిన కూటమి నాయకులు మరియు ముఖ్యంగా నక్కా శ్రీను, ముమ్మిడి బుజ్జి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో చైర్మన్ మాసుమేను మంగ గంగయ్య తో పాటు వైస్ చైర్మన్ నగుబత్తుల రాంబాబు, డైరెక్టర్లు ర్యాలి సత్య సౌజన్య సతీష్, మారెళ్ల రామకృష్ణ, గొల్లపల్లి రాజేశ్వరి నారాయణరావు, గుత్తుల వెంకటలక్ష్మి శ్రీనివాస్, ఇట్టా చిన వెంకటయ్య, పుల్ల బుల్లి వీర్రాజు, లోడా జ్యోతి వెంకటరమణ, గుగ్గిలపు విజయలక్ష్మి నాగేంద్ర కుమార్, దొమ్మేటి వెంకటరమణ మరియు రేపూరు గ్రామం టీడీపీ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు, రైతులు, సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ సెక్రటరీ డ సిబ్బంది మరియు రేపూరు పంచాయతీ కార్యదర్శి డ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు చంద్రబాబు కి చెంప పెట్టు లాంటిది మేడిశెట్టి శ్రీనుబాబు.

అయినవిల్లి సత్య దీపిక ఉదయం విలేకరి 09: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో, ఈ పరిణామంపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మరియు వైఎస్ఆర్సీపీ అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనుబాబు స్పందించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో చోటుచేసుకున్న పరిణామాలు నిరాశ కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించిందని ఆయన తెలిపారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించకూడదన్న న్యాయ సూత్రం ఈ వ్యవహారంలో కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకునే చంద్రబాబు నాయుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఆశించిన న్యాయం చేయలేకపోయారని శ్రీనుబాబు విమర్శించారు. బీసీలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఈ పరిణామంతో స్పష్టమైందని ఆరోపించారు.బీసీలకు సముచిత ప్రాధాన్యం కల్పించింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని ఆయన పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉప



ముఖ్యమంత్రి పదవులతో పాటు రాజ్యసభ, ఇతర కీలక పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం కల్పించారని గుర్తుచేశారు. బీసీల రాజకీయ సాధికారతకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో బాబుకు రుచి చూపిస్తాం అని అన్నారు..



రామ్ చరణ్ కీలక నిర్ణయం..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కథల ఎంపిక నుంచి దర్శకుల వరకు ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథకు రామ్ చరణ్ నో చెప్పారంటూ తాజాగా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై పూర్తి క్లారిటీ రావలసి ఉంరామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడంతో పాటు చరణ్ నటనకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈ విజయవంతమైన జోడీ మరోసారి కలిసి పనిచేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాత్కాలికంగా 'ఆర్‌సీ17'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారుతాజాగా బాలీవుడ్ దర్శకుడు అపూర్వ లఖియా, రామ్ చరణ్‌ను కలిసి ఓ కథ వినిపించారనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే ఆ కథపై చరణ్ ఆసక్తి చూపలేదని, ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తన కెరీర్‌లో కీలకమైన దశలో ఉన్న రామ్ చరణ్, బలమైన కథలు ఉన్న సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన నిజంగానే ఈ దర్శకుడి ప్రతిపాదనను తిరస్కరించారా? అందుకు కారణం ఏమిటి? అనే విషయాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం లేదు. రామ్ చరణ్, అపూర్వ లఖియా గతంలో 'జంజీర్' సినిమాతో కలిసి పనిచేశారు. అమితాబ్ బచ్చన్ నటించిన అదే పేరుతో వచ్చిన హిందీ చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా రూపొందింది. తెలుగులో 'తుఫాన్' పేరుతో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటించగా, సంజయ్ దత్, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

ప్రభాస్ 'ఫౌజీ' కొత్త రిలీజ్ డేట్ ఇదేనా..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాలపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయన చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులు ఉండగా, వాటిలో పీరియడ్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా కొత్త విడుదల తేదీపై ప్రచారం మొదలైంది. తొలుత డిసెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించిన ఈ సినిమాను వాయిదా వేసి, 2027 మార్చి 18న విడుదల చేయాలని చిత్రబృందం ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ తేదీపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు'ఫౌజీ' చిత్రీకరణ ప్రస్తుతం కీలక దశలో ఉన్నట్లు సమాచారం. సినిమాలోని భారీ యాక్షన్ సన్నివేశాలను పూర్తి చేయడంపై చిత్రబృందం దృష్టి పెట్టిందని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆలయం నేపథ్యంలో రూపొందించిన ప్రత్యేక సెట్‌లో ఇంటర్వెల్ ఫైట్‌ను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 15 నుంచి క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ ప్రారంభించను న్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. డిసెంబర్ మొదటి వారానికల్లా ప్రభాస్‌కు సంబంధించిన ప్రధాన సన్నివేశాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. మిగిలిన యాక్షన్ ఎపిసోడ్ల చిత్రీకరణ కూడా పూర్తయితే, సినిమా తదుపరి నిర్మాణానంతర పనులపై చిత్రబృందం దృష్టి సారించనుంది. అయితే ఈ షెడ్యూల్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉందిఅక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా 'ఫౌజీ' నుంచి ప్రత్యేక గ్లింప్స్ లేదా టీజర్‌ను విడుదల చేయనున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ వీడియోతో సినిమా ప్రచారాన్ని మరింత వేగవం తం చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే పుట్టినరోజు కానుకగా ఏదైనా వీడియోను విడుదల చేస్తారా? చేస్తే అది గ్లింప్సా, టీజరా? అనే విషయాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.ప్రభాస్ కొత్త లుక్, సినిమాలోని పాత్ర స్వభావం, యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిన్నపాటి దృశ్యాలు బయటకు వస్తే అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే పుట్టినరోజు అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తు న్నారు. ఈ సినిమాలో ప్రభాస్ యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని ప్రచారం జరుగుతోంది.

నితిన్ కంబ్యాక్‌పై ప్రత్యేక ఫోకస్.. '

అలియాస్ రుక్మిణి' రిలీజ్ డేట్ ఫిక్స్!



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం ఓ మంచి విజయాన్ని అందుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. వరుస పరాజయాల తర్వాత బలమైన కంబ్యాక్ ఇవ్వాలని ప్రయత్నిస్తున్న ఆయన.. తాజాగా 'అలియాస్ రుక్మిణి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. మురళికాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో వైష్ణవి చైతన్య కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది.తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. నితిన్‌కు సంబంధించిన ఓ సింపుల్ పోస్టర్‌ను విడుదల చేస్తూ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. డిసెంబర్ 4న 'అలియాస్ రుక్మిణి' చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో నితిన్ అభిమానుల్లో ఈ సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.ఈ సినిమాతోనైనా నితిన్ తిరిగి విజయాల బాట పడతారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కథల ఎంపికలో కొత్తదనం చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవాలని చూస్తున్న నితిన్‌కు ఈ చిత్రం ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి. ముఖ్యంగా రొమాంటిక్ కామెడీ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. మరోవైపు, ఈ చిత్రానికి నేచురల్ స్టార్ నాని నిర్మాతగా వ్యవహరిస్తుండటం కూడా సినిమాపై అంచనాలు పెరగడానికి ఒక కారణంగా నిలుస్తోంది.

యష్ 'టాక్సిక్'కు మరో షాక్.. రూ.200 కోట్ల ఓటీటీ డీల్‌పై నీలినీడలు!

కన్నడ రాకింగ్ స్టార్ యష్‌కు 'కేజీఎఫ్' సిరీస్ ఎలాంటి గుర్తింపును తీసుకొచ్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాలతో దేశవ్యాప్తంగా భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్న ఆయన.. తదుపరి చిత్రాల విషయంలో ఎంతో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌తో కలిసి 'టాక్సిక్' అనే భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన ఓటీటీ బిజినెస్‌పై తాజాగా పలు వార్తలు వినిపిస్తున్నాయి. 'టాక్సిక్' సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. యష్ చాలా కాలం తర్వాత హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఈ ప్రాజెక్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా విడుదలకు ముందే డిజిటల్ హక్కుల విషయంలో భారీ మొత్తంలో బిజినెస్ జరగనుందనే ప్రచారం సాగింది

ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. తొలుత ఈ ఒప్పందం విలువ సుమారు రూ.200 కోట్ల వరకు ఉండొచ్చని ప్రచారం జరిగింది. అయితే తాజా ప్రచారం ప్రకారం, సినిమా హక్కుల కోసం మొదట అనుకున్న స్థాయిలో డిమాండ్ లేదని తెలుస్తోంది. రూ.200 కోట్లుగా వినిపించిన ఓటీటీ డీల్ విలువ రూ.30 కోట్లకు తగ్గినట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, ఈ మొత్తం విషయంలోనూ తుది ఒప్పందం కుదిరిందా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ వార్తలపై చిత్రబృందం లేదా సంబంధిత ఓటీటీ సంస్థ అధికారిక ప్రకటన చేయలేదు.'కేజీఎఫ్' సినిమాల తర్వాత యష్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించడానికి చాలా సమయం తీసుకున్నారు. చివరకు గీతూ మోహన్‌దాస్



దర్శకత్వంలో 'టాక్సిక్' చిత్రాన్ని ప్రారంభించారు. విభిన్నమైన కథాంశం, భారీ నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీంతో ఈ సినిమాపై దేశవ్యాప్తంగా సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

శర్వానంద్ 'భోగి' నుంచి జానపద గీతం విడుదల



టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న హీరో శర్వానంద్ ఈసారి మాస్ హీరోగా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో ఆయన నటిస్తున్న యాక్షన్ డ్రామా 'భోగి'పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాలోని యాక్షన్‌తో పాటు ఇతర అంశాలను పరిచయం చేయగా.. తాజాగా చిత్రబృందం తొలి పాటను విడుదల చేసింది. 'ఎగిలి వరంగ' పేరుతో వచ్చిన ఈ జానపద గీతం పల్లె జీవనశైలిని, అక్కడి ప్రజల సంస్కృతిని అందంగా ఆవిష్కరిస్తోంది. 'ఎగిలి వరంగ' పాటలో గ్రామీణ జీవితంలోని ఎన్నో కోణాలను చూపించారు. తెల్లవారుజామున పల్లెల్లో మొదలయ్యే సందడి, తమ తమ పనులకు వెళ్లే ప్రజలు, వారి వృత్తులు, కుటుంబాల మధ్య ఉండే అనుబంధాలు వంటి అంశాలను పాటలో పొందుపరిచారు. గ్రామంలోని పెద్దల పట్ల ప్రజలు చూపించే గౌరవం, పటేల్ పట్ల ఉండే మర్యాదను కూడా ఈ గీతం ప్రతిబింబిస్తోంది.పల్లె ప్రజలు తమ కష్టాలను లెక్కచేయకుండా రోజువారీ పనుల్లో నిమగ్నమయ్యే విధానాన్ని పాటలో సహజంగా చూపించారు.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

బీసీలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు :

వైఎస్సార్‌సీపీ పలాస-కాశీబుగ్గ పట్టణ అధ్యక్షులు గోపి శిష్ట ధ్వజం



పలాస అక్టోబర్ 09 (సత్య దీపిక ఉదయం బ్యూరో) :చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం బీసీ వర్గాలను పూర్తిగా దగా చేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు గోపి శిష్ట తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వారి ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు.

గతంలో చెల్లని జీవోలు ఇచ్చి బీసీలతో పాలాభిషేకాలు చేయించుకుని నాటకాలడారిన చంద్రబాబు, చివరకు తన సొంత పార్టీ నేత బిర్రు ప్రతాప్ రెడ్డితోనే కోర్టుల్లో పిటిషన్లు వేయించి బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న చరిత్రను ప్రజలు మర్చిపోలేదని గుర్తుచేశారు.

ప్రధానాంశాలు: ఢిల్లీ పర్యటనలో బీసీల పట్ల నిర్లక్ష్యం: కేంద్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండి, ఇటీవలే రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలతో భేటీ అయినప్పటికీ బీసీ రిజర్వేషన్ల కోసం కనీసం ఒక వినతిపత్రం కూడా ఇవ్వకపోవడం విచారకరం.

షెడ్యూల్ 9 లో చేర్చాలి: బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధం చేసి, న్యాయ పరమైన ఇబ్బందులు రాకుండా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నా చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు.

చంద్రబాబు తీరుపై బీసీల ఆగ్రహం: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 34% రిజర్వేషన్ల హామీని గాలికి వదిలేసి, బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్న చంద్రబాబు నైజంపై రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు రగిలిపోతున్నాయి. బీసీలకు చేసిన దగాపై చంద్రబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 34 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థ ఎన్నికల కో ఆర్డినేషన్ నిర్వాహక దళ్ సభ్యునిగా విత్తం నాని





తాళ్లపూడి, అక్టోబర్ 9 సత్య దీపిక ఉదయం :- జనసేన పార్టీ అధిష్టానం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కో-ఆర్డినేషన్ కమిటీల నియామకం చేపట్టింది. పార్లమెంట్ స్థాయి కమిటీ, స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలు పేరుతో ఐదుగురు సమన్వయ కర్తలు, నిర్వాహక దళ్ పేరుతో 32 మంది సభ్యులను నియమించారు. మరో ఐదుగురు సపోర్ట్ టీమ్ గా నియమించబడ్డారు. ఈ మేరకు ఒక బ్రోచర్ వాట్సాప్ గ్రూఫ్ లో చక్కర్లు కొడుతోంది. కాగా నిర్వాహక దళ్ సభ్యులు 32 మందిలో కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన విత్తం వీర వెంకట సత్య నారాయణ (నాని) ఒకరు. ఇటీవల కాలంలో జనసేన పార్టీ, పదవులు ఎన్నికల్లో పోటి చేయాలనుకునే వారి వద్ద నుండి దరఖాస్తులు తీసుకున్న విషయం జనసేన పార్టీ కేడర్ అందరికి తెలిసిందే. ధరఖాస్తుల పరిశీలన అనంతరం పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాల్లో ఈ నియామకాలు ఓ భాగంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

రాజోలు అన్నా క్యాంటిన్‌లో భోజనం కొరత ఆకలితో వెళ్లిపోయిన ప్రజలు

రాజోలు అక్టోబర్ 9 (సత్య దీపిక ఉదయం): రాజోలు అన్నా క్యాంటిన్ లో శుక్రవారం భోజనం కొరత ఏర్పడింది. 100 మంది ప్రజలు ఆకలితో వెనక్కివెళ్లిపోయారు. మెనూ ప్రకారం ప్రతిరోజు పంపించాల్సిన భోజనం కంటే తక్కువ పంపించటం వల్లనే ప్రజలు ఆకలితో వెళ్లిపోయారు ప్రతి గురువారం ప్రక్కన ఉన్నా సాయిబాబా గుడిలో భోజనాలు ఉంటాయి కాబట్టి వారంలో ఆ ఒక్క గురువారం రోజు ఖచ్చితంగా తక్కువ మందికే భోజనం పంపిస్తున్నారు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అయితే అయితే ప్రతిరోజు ప్రకారమే భోజనం పంపించేయాలి భోజనం ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం ఉండటం లేదు. ఇక్కడ కనీసం పుట్టినరోజు చేసుకుని ఎవరైనా నాన్ విజిటేరియన్ తో అందరికి భోజనం పెట్టాలన్న వీలుపడదు కారణం ఏంటంటే ఇది ఇస్కాన్ వారు నిర్వహణలో ఉండటం వల్ల. గతంలో ఎమ్మెల్యే పుట్టినరోజున ఆయన అభిమానులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు గుడ్డు వేస్తారు అనే కారణంతో కేక్ కూడా కట్ చేయలేకపోయారు. ప్రతి రోజు ప్రభుత్వం పెట్టిన నిబంధనలు ప్రకారం భోజనం వస్తే అందరికి సరిపోతుంది శుక్రవారం నిన్నటి రోజు రైస్ తక్కువ రావడంతో పేదలు, పనిమీద రాజోలు వచ్చిన వారు అన్నా క్యాంటిన్ లో భోజనం దొరుకుతుంది అని ఆశ పడినవారికి భోజనం తక్కువ సరఫరా కావడంతో 100 మంది ఆకలితో వెనక్కి వెళ్లిపోయారు పూర్తి స్థాయిలో ప్రభుత్వం మెనూ అమలుచేయాలనీ, స్థానిక అధికారులు రాజోలు అన్నా క్యాంటిన్ ప్రతి రెండు రోజులకు ఒకసారి పర్యవేక్షణ చేయాలనీ ప్రజలు కోరుతున్నారు. ఏ సమయంలో భోజనం ప్రారంభిస్తున్నారు ఏ సమయంలో భోజనాలు అయిపోతున్నాయి ఏ సమయంలో గేట్ వేసేస్తున్నారు అక్కడ సిసి కెమెరాలే సాక్ష్యంగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సుప్రీం కోర్ట్

బాపట్ల జిల్లా బ్యూరో, అక్టోబర్ 9 (సత్య దీపిక ఉదయం విలేకరి) : ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆరు వారాల గడువు ముందే, హైకోర్టు ఇచ్చిన ఆరువారలగడువు లోపు నోటిఫికేషన్ ఇచ్చే టందుకు సిద్ధమని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది, నోటిఫికేషన్ విడుదలయ్యే సమయానికి సర్ ..ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తయితే నూతన ఓటర్ల జాబితాల ప్రకారం ఎన్నికలు జరపాలని సుప్రీం కోర్ట్, ..సర్.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తికాకుంటే పాత జాబితాల ప్రకారమే ఎన్నికలు జరుపుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినది.



మధువని

"మనసు ఓ మధువని అంత అందమైనదాన్ని అమృత సమానమైన దాన్ని మనిషి అపభ్రశంగా వాడుతుండటమే విషాదం మనసును అర్థంలేని దానిగా మార్చుకోవడమే అతడి నైజం. ఇది అమాయకత్వం కావచ్చు. అజ్ఞానం కావచ్చు, అతితెలివి కావచ్చు. నిజం మనసు ఒక మధువని వసంతంలో ఆమనిలా, వర్షరుతువులో తొలి చినుకులా వేసవిలో వెన్నెలలా ఉంటుందది, తేనెలా తావిలా, హరివిల్లులా, మార్గవంగా, మాధుర్యంగా ఉండే మధువని అది. అంత అందమైన అపురూపమైన మనసును మనిషి చెత్త కుండీలా చేస్తున్నాడు. మురికి కూపంగా మారుస్తున్నాడు. ఆట పేరిట తూనీగతోకకు దారం కట్టి లాగిచంపడం కొందరి పిల్లలకు అలవాటు. పెద్దయ్యాక అది మరింత ముదిరి మానవత్వాన్ని మహత్వపూర్ణ మనసును చంపేసుకోవడం మనిషికి పరిపాటయ్యింది. పిల్లలు పెద్దయ్యేసరికి అభివృద్ధి కనిపించాలి. సాధకుడు కేవలం శ్వాసవెంటే నడుస్తూ శాశ్వతధామానికి చేరేప్రక్రియలో మనస్సే ప్రధాన పాత్ర పోషిస్తుంది. క్రౌంచ్వాత్తిలా తాను కరుగుతూ, లీనమగుతూ లయమైపోతుంది. సాధకున్ని ఆత్మరూపిగా, ఏకాత్మగా మలుస్తుంది. మారుస్తుంది.

జీవాత్మ పరమాత్మగా మారేవేళ తాను సమసి పోతూ శూన్యమవుతూనే పరమాత్మకు వేదిక పరుస్తుంది. ఇంత గొప్పమనస్సును మనం ఏమి చేస్తున్నాం, ఏవిధంగా ఉపయోగించు కుంటున్నాం. పరమాత్మను వీక్షించాల్సిన, ఆశ్వాదించాల్సిన శ్రవణానందకరంగా ఆలకించాల్సిన ఇంద్రియ సమూహంతో ప్రాపంచిక దుర్గందాన్ని వీలుస్తున్నాం. దుర్నీతిని చూస్తున్నాం. దుష్టమైనవాటిని వింటున్నాం. అమృతతుల్యమైన సాత్వికాహారాన్ని తినాలి. రసమాధుర్యాన్ని దైవనామ 'ఆచమనంగా అవుపాసన పట్టాలి. అట్లాకాక జిహ్వతో రాక్షసాహారం తింటున్నాడు. ఆటవిక జీవనం సాగిస్తున్నాడు. ఇదంతా మనస్సు ప్రేరణతోనే జరుగుతోంది. మనసును అదుపుచేసేది బుద్ధి దాన్ని పెడత్రోవ పట్టించాడు మనిషి. అందువల్ల మధువనిగా మహత్వపూర్ణ పాత్రను పోషించాల్సిన మనస్సు తన తత్వానికి, వక్తిత్వానికి తానే శత్రువుగా మారుతోంది. ఏమార్చు కుంటోంది. కూల్చుకుంటోంది. తనగొంతులో తానే విషం పోసుకుంటోంది. తన చెవుల్లో తానే సీసం ఒంపుకుంటోంది. తన కళ్ళలో తానే జిల్లేడు పాలు పిండుకుంటోంది. బుద్ధిజీవి కావలసిన మానవుడు మనస్సును దారి తప్పిస్తున్నాడు. మనస్సు సహకారంతో మహోన్నత స్థాయికి ఎదగకుండా నరకాన్ని సృష్టించు కుంటున్నాడు. మనిషి తనను తాను కోల్పోతున్నాడు. మనిషి తనకు తాను ఆత్మనని గుర్తించే వరకూ ఆత్మగా మిగిలేవారకూ ఆ ప్రక్రియలో శూన్యంగా కరిగేవరకూ అతడికి మనస్సే మార్గదర్శి అలాంటి సాధన సంపత్తిగల మనిషికి సద్గురు దర్శనమిచ్చి జన్మరాహిత్యానికి మార్గాన్ని బోధిస్తాడు. పువ్వు పువ్వుగా వుండదు, కాయగా మారుతుంది. కాయ కాయగా మిగలదు పండుగా మారుతుంది. పువ్వేకాదు ప్రతీదీ అంతే. ప్రకృతి ప్రతీ అణువూ పరిణామ శీలమే. మానవుడు మాధవుడయ్యేందుకు పుట్టాడు. దానవుడయ్యేందుకుకాదు, మరియు మానవుడుగానే మిగిలిపోయేందుకు అసలేకాదు. ధ్యానం అనే దర్పణంలో మనలను మనం చూసుకుందాం. కోరలు తొలగించుకుందాం, కొమ్ములు వదిలించుకుందాం. అప్పుడు నెమలిపించమైనా, మురళీ అయినా వాటంతట అవే మన చెంతకు చేరుతాయి. ఆ సద్గురువు మార్గంలో తనను తాను తెలుసుకుని తాను మూలములేని గుర్తెరిగే శరీరాన్ని గురువుద్వారా అనుభూతిచెంది, ఎరుక రహితం చేసుకుని జన్మరాహిత్యం పొందడమే మానవుని జన్మకు ముఖ్యోద్దేశం.

ప్లకార్డులతో దర్శకుడు వినాయక్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఈతకోట గ్రామ ప్రజలు



రావులపాలెం, అక్టోబరు 9 (సత్యదీపిక ఉదయం ప్రతినిధి) : ఘనంగా జరిగిన మెగా డైరెక్టర్ వినాయక్ జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ప్రముఖ సినీ దర్శకులు, మెగా డైరెక్టర్ గంద్రోతు వీర వెంకట వినాయక్ (వీవీ వినాయక్) జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఈతకోట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వినాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని వీవీ వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు. ప్రజాసేవకుడు గంద్రోతు దుర్గాసురేష్, గంద్రోతు వీరగోవిందరావు, గంద్రోతు దుర్గాదేవి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరెన్నో విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించాలని ఆకాంక్షిస్తూ వినాయక్ గోత్ర నామాలతో గ్రామంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈతకోట గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ వీధిలో ఉన్న కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద పెద్దలు, యువకులు, నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మెగా డైరెక్టర్ వీవీ వినాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ భవానీలు. గ్రామప్రజలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి తమ ఆశీస్సులు అందజేశారు ఈ సందర్భంగా గంద్రోతు సోదరులు వీవీ వినాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బర్తడే విసెస్ తో ఆయనకు అభిమానులు, గ్రామ ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 'ఆది' చిత్రంతో దర్శకుడిగా తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించిన వీవీ వినాయక్, తనదైన దర్శకత్వ ప్రతిభతో తెలుగు సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్, రవితేజ, ప్రభాస్, నితిన్, బెల్లంకొండ శ్రీనివాస్, సాయి ధరమ్ తేజ్.అఖిల్ ప్రముఖ హీరోలతో విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించి ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్నారని అన్నారు. మాస్, యాక్షన్, కుటుంబ కథాంశాలను తనదైన శైలిలో తెరకెక్కిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో వీవీ వినాయక్ ప్రత్యేకతను సాధించారని పేర్కొన్నారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన పలు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాలు సాధించడంతో పాటు, తెలుగు సినిమా దర్శకుల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. అందరితో కలిసుండే వీవీ వినాయక్‌లోని సృజనాత్మకత, కష్టపడే తత్వం, సహచరులను ప్రోత్సహించే స్వభావం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో మంచి, విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించి ప్రేక్షకులను అలరించాలని, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూకపై రమేష్, కొడమంచిలి చిరంజీవి, యర్రంశెట్టి కాళీకృష్ణ, నిచ్చినకోళ్ల వెంకటేశ్వరరావు, గుబ్బల రాంమోహన్ రావు(రాము),ెగడ్డం రాజు కుమార్,రాపాక దుర్గా ప్రసాద్,గంద్రోతు లక్ష్మణ్, యర్రంశెట్టి సత్తిరాజు, మోటూరి మహేంద్ర,అడబాల నరేష్, గంద్రోతు శ్రీనివాస్, బొరుసు వీరబాబు,ఆకుల శ్రీనివాస్, కోప్పినీడి సత్తిపండు, బొరుసు శ్రీనివాస్ (తాతాలు), గుత్తుల హరికృష్ణ, తిరుమలశెట్టి గోవిందు,గంద్రోతు అశోక్, జనిపిరెడ్డి మణికంఠ, బుడ్డిగ నాగబాబు, చింతపల్లి బూరి, గంద్రోతు గోపాలరావు (గోపి),గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు,పలు పార్టీల నాయకులు,వినాయక్ సేవా యూత్ సర్కిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



పలాస అక్టోబర్ 09 (సత్య దీపిక ఉదయం బ్యూరో) : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా విద్యుత్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. శ్రీకాకుళం జిల్లా జేఏసీ చైర్మన్ కింతల శంకరరావు నేతృత్వంలో జిల్లా జేఏసీ ముఖ్య నాయకులందరూ పలాస ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), పలాస డీఈఈ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), సోంపేట డీఈఈలతో పాటు ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, కంచిలి, మందస, పలాస, కాశీబుగ్గ, వజ్రపు కొత్తూరు సెక్షన్ల పరిధిలో ఉన్న ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్)లకు మరియు 132 కేవీ ఇచ్ఛాపురం, పలాస 132 కేవీ ఏఈలకు వినతి పత్రాలు అందజేశారు.దశాబ్దాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరిం చాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉచిత హెల్త్ కార్డులు, రూ.కోటి ప్రమాద బీమా, రూ.10 లక్షల రిటైర్మెంట్ గ్రాట్యుటీ కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, సర్వీస్ వెయిటేజీ ఇన్సెంటివ్‌లు, నిలిపివేసిన డీఏను పునరుద్ధరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ, యూనియన్ నాయకులు, పలువురు కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

చీపురు పట్టిన శ్రమజీవి.. ఆత్మగౌరవ పోరాటం!

భిక్ష కాదు.. ఉపాధి కావాలి : పలాస పారిశుధ్య కార్మికురాలు నీలిమ నినాదం



పలాస అక్టోబర్ 09(సత్య దీపిక ఉదయం బ్యూరో) : తెల్లవారక ముందే పలాస వీధుల్లో శబ్దం వినబడుతుంది. ఊరంతా గాఢ నిద్రలో ఉండగానే, చేతిలో చీపురు పట్టుకుని రోడ్లను శుభ్రం చేసే పారిశుధ్య కార్మికురాలు నీలిమ అడుగులు పడతాయి. సమాజం ఆమెను 'ట్రాన్స్ జెండర్' అనే ముద్రతో చూస్తుంటే.. ఆమె మాత్రం తనను తాను ఒక శ్రమజీవిగా, సమాజానికి సేవ చేసే పౌరురాలిగా నిలబెట్టుకుంటోంది. ఆత్మగౌరవంతో జీవించాలనే ఆమె ఆకాంక్ష, ఎదుర్కొంటున్న సవాళ్లు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తున్నాయి. కడుపు కాలినా.. కర్తవ్యం ఆగలేదు ఉపాధిని నమ్ముకుని, భిక్షాటనను నిరసిస్తూ పలాస మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలిగా నీలిమ విధులు నిర్వహి స్తోంది. గత రెండు నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయినా, తన విధుల పట్ల అంకితభావాన్ని వీడలేదు. "రోజూ కడుపు నింపుకోవడానికి, ఇల్లు గడవడానికి డబ్బు అవసరమే. కానీ, మనల్ని నమ్ముకున్న ఊరి పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయకూడదు" అని నీలిమ అంటోంది. ఈ క్రమంలోనే ఇటీవల శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌ను కలసి తన ఆర్థిక, సామాజిక సమస్యలపై వినతిపత్రం అందజేసింది. దీనిపై స్పందించిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, నీలిమకు అండగా నిలుస్తామని అభయమిచ్చారు.

"ట్రాన్స్ జెండర్‌గా పుట్టడం మా తప్పు కాదు. సమాజం మమ్మల్ని వేరే గ్రహం నుంచి వచ్చిన వారిగా చూడకూడదు. మాకూ ఆకలి, కన్నీళ్లు, కలలు ఉంటాయి. మాకు జాలి వద్దు.. మా శ్రమకు తగిన ఉపాధి, గౌరవం ఇస్తే చాలు."- నీలిమ, పారిశుధ్య కార్మికురాలు

చీపురుకే కాదు.. కలనికి కూడా సత్తా ఉంది! అవకాశం లభిస్తే ట్రాన్స్ జెండర్లు ఏ రంగానికీ తక్కువ కాదని నిరూపించడానికి అనేక ఉదాహ రణలు ఉన్నాయి. ఒడిశాకు చెందిన అశ్వర్య రుతుపర్ణ ప్రధాన్ ఒడిశా ఫైనాన్షియల్ సర్వీసెస్ ద్వారా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా సేవలం దిస్తూ దేశంలోనే గుర్తింపు పొందిన ట్రాన్స్ జెండర్ సివిల్ సర్వెంట్‌గా నిలిచారు. సరిగ్గా ప్రోత్సహిస్తే చీపురు పట్టిన చేతులే దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలవని ఆమె నిరూపించారు.

పథకాలు సరే.. మారాల్సింది సమాజ దృక్పథమే!

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్మైల్' పథకం ద్వారా ట్రాన్స్ జెండర్లకు నైపుణ్యాభివృద్ధి, విద్యావకాశాలు, స్వయం ఉపాధి మరియు పునరావాస కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రభుత్వాలు చట్టాలు చేసినంత మాత్రాన సరిపోదని, సమాజపు ఆలోచనా విధానంలో మార్పు రావాలని సామాజిక వేత్తలు అభిప్రాయ పడుతున్నారు.



హేళన వీడాలి: వీధిలో కనిపించినప్పుడు వింతగా చూడటం, నవ్వడం మానాలి.

అవకాశాలు ఇవ్వాలి: అర్హత ఉన్న చోట ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలి.

శ్రమను గౌరవించాలి: వృత్తి ఏదైనా, కష్టపడి జీవించే తత్వాన్ని సమాజం ఆదరించాలి.

పలాస వీధుల్లో నీలిమ ఊడుస్తున్నది కేవలం చెత్తను మాత్రమే కాదు.. సమాజంలో పేరుకుపోయిన వివక్ష అనే మురికిని కూడా! ఆమె కోరుతున్నది దానం కాదు.. ఒక మనిషిగా జీవించే ఆత్మగౌరవ హక్కు!

కార్యకర్తల కష్టాన్ని గుర్తిస్తాం: గొల్లపల్లి అమూల్య

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల సమన్వయంతో ముందుకు వెళ్లాలి

రాజోలు, అక్టోబర్ 9 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : రాజోలు నియోజకవర్గం శివకోటి గ్రామంలోని టీడీపీ కార్యాలయం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాజోలు టీడీపీ ఇన్‌చార్జ్ గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో 50వ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లిలి'కేడర్ విత్ లీడర్'లిలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు పెచ్చెట్టి నరసింహారావు (బాబు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గొల్లపల్లి అమూల్య మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తల సేవలను గుర్తిస్తామని, వారి సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పెచ్చెట్టి బాబు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గొడ్డలి పార్టీకి అవకాశం ఇవ్వకుండా, కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని గంధం పల్లంరాజు



సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం అదృష్టమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలకు, పార్టీ శ్రేణులకు నాయకత్వం మరింత చేరువ కావడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

రూ.1.01 కోట్లతో నిర్మించిన నాలుగు హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, అక్టోబర్ 09 (సత్య దీపిక ఉదయం విలేకరి) : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మించిన నాలుగు విలేజ్ హెల్త్ క్లినిక్‌లను శుక్రవారం ఆయన అధికారులు, కూటమి పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. గ్రామాల్లోనే వైద్య సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతాయని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

నాలుగు హెల్త్ క్లినిక్‌లకు రూ. 1.01 కోట్ల వ్యయం

రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో నాలుగు హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం పనులకు మొత్తం రూ. 1.01 కోట్లు వెచ్చించారు.

క్లినిక్‌ల వారీగా వివరాలు: అద్దంపల్లి గ్రామం, హెల్త్ క్లినిక్ భవన పనుల కోసం రూ. 17.78 లక్షలు. యనమదల గ్రామం హెల్త్ క్లినిక్ భవన పనుల కోసం రూ. 20.40 లక్షలు. కందులపాలెం గ్రామం,హెల్త్ క్లినిక్ భవన పనుల కోసం రూ. 26.95 లక్షలు. వెల్ల-1, హెల్త్ క్లినిక్ నిర్మాణానికి రూ. 36 లక్షలు వెచ్చించినట్టు మంత్రి వెల్లడించారు. ఈ నాలుగు కేంద్రాల ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ కె . శ్రీనివాస్, ఎంపీడీవో పద్మజ్యోతి, ఏఈ యేసు రత్నం, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, పెంకే సాంబశివరావు, వయిట్ల రాజబాబు, గజలక్ష్మి, జాస్తి విజయలక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, స్థానిక కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సుభాష్ సమక్షంలో టీడీపీలో చేరిన 120 మంది వైసీపీ కార్యకర్తలు



కె గంగవరం, అక్టోబర్ 09 (సత్య దీపిక ఉదయం విలేకరి) : కె. గంగవరం మండలం కూళ్ల గ్రామంలో పామర్రు, కోట గ్రామాలకు చెందిన సుమారు 120 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ సాదే కపిల్, మాజీ వైస్ సర్పంచ్ దడల సత్యనారాయణ, వార్డు సభ్యులు పంపన పెద్దబ్బు, కేసన సూర్యనారాయణతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, గంగవరం మండల టీడీపీ అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్ తదితరులు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయంతో పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కలుగుతున్న ప్రయోజనాలను వివరించాలని పేర్కొన్నారు.

పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మంత్రి సుభాష్ రామచంద్రపురం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు తెలిపారు. మంత్రి వ్యక్తిగతంగా అందిస్తున్న సహకారం, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తమను ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, ఆత్మ చైర్మన్ వెంటూరి వీరరాఘవ చౌదరి, మురర్జీ, చిర్రా సురేష్, కాకర్లపూడి రామచంద్ర రాజు, గంజా సత్యనారాయణ, వాసంశెట్టి బాలా పలువురు టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ టైక్వాండో పోటీల్లో కోనసీమ బాలికకు స్వర్ణ పతకం

లాహితీ తేజను అభినందించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా..



అమలాపురం, అక్టోబర్ 09 (సత్య దీపిక ఉదయం విలేకరి) : జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొని బంగారు పతకం సాధించిన డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన గుబ్బల లాహితీ తేజను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ అభినందించారు. జిల్లాకు చెందిన హోంగార్డు గుబ్బల నాగార్జున, లీలా దుర్గ దంపతుల కుమార్తె లాహితీ తేజ గెద్దాడలోని గ్లోబల్ ఎడ్యుకేర్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. అంబాజీపేట శ్రీనివాస టైక్వాండో క్లబ్‌లో జిల్లా టైక్వాండో కార్యదర్శి పితాని త్రిమూర్తులు వద్ద శిక్షణ పొందుతోంది. ఇటీవల మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొని స్వర్ణ పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనా లాహితీ తేజను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. బాలికకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు, శిక్షణ ఇచ్చిన పితాని త్రిమూర్తులను కూడా అభినందించారు.

రైళ్లలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

22 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసులు

పలాస, అక్టోబరు 09 (సత్య దీపిక ఉదయం బ్యూరో) : రైళ్లలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను పలాస గవర్నమెంట్ రైల్వే పోలీస్ (జీఆర్‌పీ), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) పోలీసులు ఉమ్మడిగా నిర్వహించిన తనిఖీల్లో అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 22 గ్రాముల బంగారు పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నట్లు పలాస జీఆర్‌పీ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) దుంపల శ్రీనివాసరావు వెల్లడించారు.

మహిళలే లక్ష్యంగా చోరీలు: పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రం ఖుర్దా జిల్లా, జింకియా పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన సంతోష్ కుమార్ బోయ్, మనోజ్ కండి అనే ఇద్దరు నిందితులు ఈ నేరాలకు పాల్పడుతున్నారు. ఖుర్దా – బరంపురం – సోంపేట – పలాస రైల్వే మార్గంలో ప్రయాణించే రైళ్లలో వీరు సంచరించేవారు. రాత్రి వేళల్లో ప్రయాణికులు నిద్రపోతున్న సమయంలో, కిటికీల వద్ద కూర్చున్న మహిళా ప్రయాణికుల దృష్టి మళ్లించి వారి మెడలోని బంగారు చైన్లు, పుస్తెల తాళ్లను తెంపుకుని పారిపోతున్నట్లు విచారణలో తేలింది.

సంయుక్త తనిఖీల్లో పట్టుబడిన నిందితులు: ప్రయాణికుల భద్రత నిమిత్తం పలాస సీపీడీఎస్ టీమ్, విశాఖపట్నం సీఐబీ టీమ్, పలాస క్రైమ్ డిటెక్షన్ టీమ్‌లు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఈ ఇద్దరూ చిక్కారు. పలాస జీఆర్‌పీ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా వీరి నుంచి 22 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యల నిమిత్తం గౌరవ న్యాయ స్థానంలో హాజరు పరిచారు.



అభి అభినందించిన అధికారులు: ఈ ముమ్మర తనిఖీల్లో జీఆర్‌పీ ఎస్ఐ దుంపల శ్రీనివాసరావుతో పాటు క్రైమ్ డిటెక్షన్ టీమ్ సిబ్బంది ఎం. సంతోష్ కుమార్, బి. దేవేంద్రనాథ్, ఆర్‌పీఎఫ్ సీపీడీఎస్ టీమ్ ఎస్ఐ టి. నిఖిల్ కుమార్, సిబ్బంది రాజుల కుమార్, సీహెచ్. శంకర్ మరియు ఆర్‌పీఎఫ్ సీఐబీ టీమ్ ఎస్ఐ ఎం. మాల్యాద్రి, కానిస్టేబుల్ కేఎస్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి: రైలు ప్రయాణాల్లో ప్రయాణికులు తమ మొబైల్ ఫోన్లు, విలువైన బంగారు ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ దుంపల శ్రీనివాసరావు సూచించారు. రైళ్లలో లేదా స్టేషన్లలో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

బీసీలకు 34% రిజర్వేషన్‌పై టీడీపీ కట్టుబడి ఉంది

చట్టపరమైన అడ్డంకులున్నా పార్టీ పరంగా తగిన ప్రాధాన్యం: ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు

పలాస అక్టోబర్ 09 (సత్య దీపిక ఉదయం బ్యూరో) : బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న విషయంలో తెలుగుదేశం పార్టీ పూర్తి చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని ఏపీటీపీసీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. చట్టపరమైన సమస్యల కారణంగా రిజర్వేషన్ అమలులో ఇబ్బందులు తలెత్తినా, పార్టీ పరంగా బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు టీడీపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

చారిత్రాత్మక నిర్ణయాలు టీడీపీవే: బీసీలకు రాజకీయంగా, సామాజికంగా సముచిత స్థానం కల్పించిన చరిత్ర ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. 1987లో 20 శాతం, 1995లో 34 శాతం రిజర్వేషన్ల ద్వారా బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు టీడీపీ చారిత్రాత్మక చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయపోరాటం చేశామని, బీసీ మంత్రులు ఢిల్లీ వెళ్లి సీనియర్ న్యాయవాదులతో సంప్రదింపులు జరిపారని తెలిపారు.

16,800 మంది బీసీలకు రాజకీయ నష్టం: గొడ్డలి పార్టీ వ్యవహరించిన తీరు వల్లే బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి తీవ్ర నష్టం జరిగిందని బాబూరావు విమర్శించారు. జీవో 105, 1065ల అమలును అడ్డుకోవడం వల్ల బీసీలకు రావాల్సిన అవకాశాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. 34 శాతం రిజర్వేషన్ అమలై ఉంటే



స్థానిక సంస్థల్లో సుమారు 16,800 మంది బీసీలకు నాయకత్వ అవకాశాలు లభించి ఉండేవని పేర్కొన్నారు.

ఓటు బ్యాంకుగా చూడవద్దు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేయడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రాజకీయ విధానానికి ప్రజలు ముగింపు పలకాలాలని పిలుపునిచ్చారు. బీసీల రాజకీయ, సామాజిక సాధికారత కోసం నిరంతరం కృషి చేసేది టీడీపీ మాత్రమేనని, బీసీలకు న్యాయం చేయడంలో పార్టీ తన చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకుంటుందని వజ్జ బాబూరావు స్పష్టం చేశారు.

అనకాపల్లి సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా పి.వి.వి.నరసింహారావు బాధ్యతల స్వీకరణ

జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎస్పీ



అనకాపల్లి, అక్టోబర్:08 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు సాధారణ బదిలీల్లో భాగంగా విజయనగరం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న పి.వి.వి.నరసింహారావు అనకాపల్లి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (ఎస్డిపిఓ/డీఎస్పీ)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం వారు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం (మొక్క) అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన డీఎస్పీని అభినందిస్తూ పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు:ఎన్నికల భద్రత: రానున్న పట్టణ మరియు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణ: సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు, రౌడీ షీటర్లు మరియు పాత నేరస్థులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

విజిబుల్ పోలీసింగ్ ట్రాఫిక్: ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో 'విజిబుల్ పోలీసింగ్'ను ముమ్మరం చేయాలని, పట్టణ పరిధిలో సాఫీగా రాకపోకలు సాగేలా కఠినమైన ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అమలు చేయాలని స్పష్టం చేశారు.

?నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.వి.వి.నరసింహారావుకి అనకాపల్లి ప్రాంతంపై విశేష అనుభవం ఉంది. గతంలో వారు అనకాపల్లి టౌన్, అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా మరియు స్పెషల్ బ్రాంచ్ (ఎస్బి) సీఐగా సమర్థవంతంగా సేవలందించారు. తమ అనుభవంతో సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా డీఎస్పీ పేర్కొన్నారు.









విద్యా ప్రమాణాల పెంపునకు పటిష్ట చర్యలు

- విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ టౌన్,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి, మెరుగైన ఫలితాలు సాధించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఎఫ్ఎన్ఎల్ బేస్‌లైన్ అసెస్‌మెంట్, డిజిటల్ అభ్యసన వేదికల అమలుపై విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

(మిగితా...8లో)



సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా,

జవాబుదారితనంతో అమలు చేయాలి

- రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల



మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ప్రజలకు, ప్రభుత్వ పాలనకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడంతో పాటు, ప్రభుత్వ శాఖలలో జవాబుదారితనాన్ని పెంపొందించేలా సమాచార హక్కు చట్టం--2005ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలు--2026ను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుభాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డి.జి.పి. సి.వి. ఆనంద్, పి.సి.సి.ఎఫ్. వినయ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బెనహర్ మహేష్ దత్, రాష్ట్ర సమాచార కమిషన్ ముఖ్య కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి లతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని అన్ని జిల్లాల సమీకృత కలెక్టరేట్‌లలోని సమావేశ మందిరాల నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలకు సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల పనితీరులో జవాబుదారితనం పెరుగుతాయని తెలిపారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులు, పౌర సమాజంపై ఉందని తెలిపారు. చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ, నిర్ణీత గడువులోగా దరఖాస్తులకు సమాధానాలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా స్థాయిలోనూ సమాచార హక్కు చట్టంపై అవగాహనను పెంపొందిస్తూ, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం సమాచార హక్కు చట్టం--2005ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేస్తూ ప్రజలకు చట్టబద్ధంగా అందించవలసిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖలలో సమాచార నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం, చట్టం పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర సమాచార కమిషన్ అందిస్తున్న సేవలు, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించిన అంశాలను వివరించే 'సమాచార దర్పణం' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఆదిలాబాద్‌లో త్వరలో 10 సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు: కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లాలోని రైతులకు సోయాబీన్ అమ్మకాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోయాబీన్ పంట కొనుగోలు, సంబంధిత అంశాలపై ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రైతుల సౌకర్యార్థం 10 కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభించాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్, జైనథ్, బేల, ఇచ్చోడ, బోథ్, ఉట్నూర్ (హస్నాపూర్), ఇంద్రవెల్లి, నార్నూర్, నేరడిగొండ ప్రాంతాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందాలని సూచించారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, కేంద్రాల వద్దకు వచ్చే రైతుల కోసం తాగునీరు, నీడ తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ధాన్యం తూకంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని, కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన నగదును సత్వరమే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, మార్క్‌ఫెడ్ డి.ఎం. మహేష్ కుమార్, కేంద్ర గిడ్డంగుల సంస్థ మేనేజర్ రవికుమార్, ఏవో టెక్నికల్ విశ్వామిత్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులు, కుట్టు మిషన్ల పంపిణీ.



బెల్లంపల్లి, అక్టోబర్ 09, సత్య దీపిక ఉదయం:

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, మహిళల ఆర్థిక స్వావలంబన, మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి మండలం, బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులు, మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తోందని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా 42 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, (మిగితా..8లో)



నిజ నిర్ధారణ తర్వాతే వార్తలను

ప్రచారం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

మీడియా ప్రతినిధులు వార్తలను ప్రచురించే ముందు వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిజ నిర్ధారణ చేసిన తర్వాతే ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీసీ హాల్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. సోషల్ మీడియా, డిజిటల్ మీడియా విస్తరిస్తున్న నేపథ్యంలో ఫేక్ న్యూస్, తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. ఏఐ సాంకేతికతపై అవగాహన పెంచుకుంటూ, ధ్రువీకరించని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. వార్తల్లో వేగం కంటే వాస్తవికత, విశ్వసనీయతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలును వెలుగులోకి తీసుకురావడంలో స్థానిక విలేకరుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టులకు శిక్షణ అందించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి మీడియా అకాడమీ కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షాలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వేంకటేశ్వరరావు, డీపీఆర్వో విష్ణు వర్ధన్, రచన కళాశాల ప్రిన్సిపాల్ ఉమ మహేశ్వర్ రావు, మీడియా అసోసియేషన్ ప్రతినిధులు రాజేశ్వర్, దేవేందర్, బేత రమేష్, వినోద్, సురేష్, షాహిద్, వెంకట్, కిరణ్ తదితరులతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎవరు దొంగిలించలేని సంపద

"విద్య" మాత్రమే

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య

బెల్లంపల్లి ,అక్టోబర్ 9, సత్యదీపిక ఉదయం :

ఎవరు దొంగిలించలేని సంపద "విద్య" మాత్రమేనని, విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకలితో ఉంటే ఉపాధ్యాయులు బోధించే పాఠాలపై ఏకాగ్రత తగ్గుతుందని, పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించేందుకు ఆకలి సమస్య లేకుండా రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యతో ఏదైనా సాధించవచ్చు అని, ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఎవరు దొంగిలించలేని సంపద విద్య మాత్రమేనని, విద్య పంచేకొద్దీ పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అల్పాహార పథకాన్ని చేపట్టిందని, బాలికలు రక్తహీనత సమస్యతో బాధపడకుండా అల్పాహారం, మధ్యాహ్న భోజనం లో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ నాణ్యమైన విద్యా బోధన అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణను అందిస్తున్నామని, బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విద్య సంస్థలలో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సబ్జెక్టు లపై అవగాహన కలిగి ఉండాలని, ఇంగ్లీషు భాష పై పట్టు సాధించాలని, చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలని తెలిపారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడారంగం, సామాజిక బాధ్యతతో విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో హియరింగ్ ప్రక్రియ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల నుండి నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు స్వీకరించి పరిశీలించాలని, హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండాలని, అనర్హుల వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో ఉండకూడదని తెలిపారు.







(స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకలితో ఉంటే ఉపాధ్యాయులు బోధించే పాఠాలపై ఏకాగ్రత తగ్గుతుందని, పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించేందుకు ఆకలి సమస్య లేకుండా రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించి మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు అందుబాటులో ఉంచి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



వానాకాలం పంటల పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

- యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యతకు అనుగుణంగా రూపొందించాలి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



మంచిర్యాల బ్యూరో,సత్యదీపిక ఉదయం :

రాష్ట్రంలో వానాకాలం 2026 పంటల పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వానాకాలం పంట, వర్షపాతం వివరాలు, వ్యవసాయ కార్యకలాపాలు, రానున్న యాసంగి 2026--27 సాగు ప్రణాళిక, త్రాగునీటి సరఫరా, జల సంరక్షణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో 2026 సెప్టెంబర్ 30 నాటికి సాధారణ వర్షపాతంతో పోలిస్తే 17 శాతం లోటు వర్షపాతం నమోదైందని, అక్టోబర్ 1 నుంచి 9వ తేదీ వరకు వర్షపాత లోటు 99 శాతంగా ఉందని తెలిపారు. వానాకాలం 2026లో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి మొత్తం 1 కోటి 31 లక్షల 38 వేల 611 ఎకరాలలో సాగు నమోదు అయిందని, ఇందులో 57 లక్షల 4 వేల 059 ఎకరాలలో వరి, 48 లక్షల 43 వేల 606 ఎకరాలలో పత్తి, 5 లక్షల 92 వేల 472 ఎకరాలలో మొక్కజొన్న, 7 లక్షల 97 వేల 772 ఎకరాలలో పప్పుధాన్యాలు సాగు జరిగిందని తెలిపారు. కొన్ని జిల్లాలలో వర్షపాత లోటు కారణంగా పంటలు వాడిపోవడం, ఎండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితులను నిరంతరం పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా పత్తి, వరి తదితర పంటలపై వర్షాభావ ప్రభావాన్ని అంచనా వేసి, రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రానున్న యాసంగి 2026--27 సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి 65 లక్షల 89 వేల 293 ఎకరాలలో అంచనా సాగు జరుగుతుందని, గత యాసంగి సీజన్‌తో పోలిస్తే ఈసారి 29.3 శాతం తక్కువ సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయడం జరిగిందని తెలిపారు.



నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, సాగునీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో వరి సాగును నిరుత్సాహపరుస్తూ, ఆయా ప్రాంతాలకు అనువైన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు ఐడీల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, వానాకాలం 2026 ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు తరచూ సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతు వేదికల ద్వారా రైతులకు సకాలంలో వ్యవసాయ సలహాలు అందించాలని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు నిరంతర త్రాగునీరు సరఫరా అందించేలా మిషన్ భగీరథ, సాగునీటి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రాష్ట్రంలో త్రాగునీటి అవసరాల కోసం కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో 14, గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో 20 కలిపి మొత్తం 34 జలాశయాలను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ జలాశయాలలో త్రాగునీటి అవసరాలకు సరిపడా ఏడాది కాలానికి అవసరమైన ముడి నీటిని నిల్వ ఉంచేలా చర్యలు చేపట్టాలని, వాటిపై ఆధారపడిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు ఎగువ జలాశయాల్లోనూ తగిన నీటి నిల్వలు ఉండేలా చూడాలని సూచించారు. గ్రామాల్లోని చేతిపంపులు, నీటి సరఫరా పథకాలు, బహిరంగ బావులు సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని, స్థానిక నీటి వనరులను పరిరక్షిస్తూ నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో విద్యుత్, సాగునీరు, ప్రజారోగ్య ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో త్రాగునీటి సరఫరా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలలో జలాశయాల డెడ్ స్టోరేజీ నుంచి నీటిని వినియోగించుకునేందుకు తాత్కాలిక పంపుల ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది క్రియాశీల కూలీలు ఉన్న నేపథ్యంలో వి బి జి రామ్ జి పథకం క్రింద కూలీల సమీకరణను సమర్థవంతంగా చేపట్టి, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, అవసరమైన కూలీలను పనులలో భాగస్వాములను చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తెలంగాణ జలసిరి కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మ్యాజిక్ సోక్‌పిట్ల నిర్మాణం, 50 వేల ఫామ్ పాండ్ల ఏర్పాటు, 12 వేల పెర్కొలేషన్ ట్యాంకుల నిర్మాణం, 12 వేల బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణకు ఈ నిర్మాణాలు దోహదపడేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పని చేస్తున్న బోరు బావుల వద్ద సోక్‌పిట్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఎండిపోయిన బోరు బావుల వద్ద భూగర్భ జలాల పునరుద్ధరణకు అనువైన రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

గ్రామాలలో నీటి సంరక్షణకు అవసరమైన నిర్మాణాలను గుర్తించి, వాటి ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, సాగునీటి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులకు సకాలంలో వ్యవసాయ సలహాలు అందించడం, ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయడం, ప్రజలకు నిరంతరం త్రాగునీరు సరఫరా చేయడం, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయడం, జల సంరక్షణ నిర్మాణాల లక్ష్యాలను సాధించడం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ (మొబైల్ ద్వారా), మంచిర్యాల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన- పట్టు పరిశ్రమ అధికారి అనిత, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు పటిష్ట చర్యలు
- విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి - జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల నమోదు, హాజరు శాతాన్ని పెంచడంతో పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని, హాజరు శాతాన్ని వందకు వంద సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు.ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ అభ్యసన వేదికలను విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకునేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో తృతీయ సంవత్సరం విద్యార్థులకు కోడ్‌మిత్ర యాప్ ద్వారా నైపుణ్య శిక్షణ, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎఫ్ఎన్ఎల్ బేస్‌లైన్, మిడ్‌లైన్ అసెస్‌మెంట్ వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయడంతో పాటు, పెండింగ్ వివరాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థుల హాజరు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ఉపాధ్యాయుల హాజరు నమోదులో సాంకేతిక సమస్యల కారణంగా పనితీరు మార్కులు తగ్గడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలను సకాలంలో పరిష్కరించుకొని, సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డిగ్రీ, పాలిటెక్నిక్, ఇతర వృత్తి విద్యా కళాశాలల విద్యార్థులకు సర్టిఫికెట్లు సకాలంలో అందేలా ప్రిన్సిపాళ్లు సమన్వయంతో పనిచేయాలన్నారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, అకడమిక్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, సెక్టోరల్ అధికారులు తిరుపతి, రఘురమణ, సరిత, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.42 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా బెల్లంపల్లి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు 23,975 స్మార్ట్ రేషన్ కార్డులను, మహిళా శక్తి పథకం కింద 178 కుట్టు మిషన్లను అందజేశారు. మహిళలు కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మహిళలు స్వతంత్రంగా ఆదాయం సంపాదించే స్థాయికి చేరుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమవుతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరేటి రాజేశ్వరి, బెల్లంపల్లి ఎమ్మార్వో కృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మైనార్టీ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వే గ్రామాలలో తదుపరి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల, సత్యదీపిక ఉదయం :

రీ-సర్వే గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తదుపరి చర్యలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి., డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, తాండూర్, నెన్నెల, భీమిని, వేమనపల్లి మండలాల తహసిల్దార్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ అనంతరం తదుపరి చర్యల కార్యాచరణ వేగవంతం చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో మిగిలి ఉన్న పనులను గుర్తించి, సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ తదుపరి సర్వే కార్యకలాపాలను వేగవంతం చేయాలని, ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి మొక్కు తీర్చుకున్న 3వ వార్డు కౌన్సిలర్ సౌజన్య విజయ్ కుమార్
- రవీంద్రనగర్ దుర్గామాత కమిటీకి రూ.లక్ష విరాళం.



బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు రవీంద్రనగర్‌లో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారికి కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ తన మొక్కును చెల్లించుకున్నారు. ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రవీంద్రనగర్ దుర్గామాత కమిటీ--ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్‌కు రూ. 1,00,000 (లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. గత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాతను దర్శించుకొని, తాను 3వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు సౌజన్య విజయ్ కుమార్ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు, వార్డు ప్రజల ఆదరణతో తాను అత్యంత భారీ మెజారిటీతో విజయం సాధించానని, తన మొక్కు నెరవేరిన నేపథ్యంలో అమ్మవారి సేవలో భాగంగా ఈ విరాళాన్ని అందించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారిపై నాకు అపారమైన విశ్వాసం ఉంది. అమ్మవారి కృపాకటాక్షాలతో పాటు ప్రజల ఆశీస్సుల వల్లే నేను కౌన్సిలర్‌గా భారీ మెజారిటీతో విజయం సాధించగలిగాను. ఈ విజయం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. అమ్మవారి చల్లని దీవెనలు 3వ వార్డు రవీంద్రనగర్ ప్రజలందరిపై, మా కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రవీంద్రనగర్‌ను అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను అని అన్నారు. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో దుర్గామాత కమిటీకి లక్ష రూపాయల విరాళం అందించడం పట్ల కమిటీ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ఈ-వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ కీలకం

బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా



నిరుపయోగ ఎలక్ట్రానిక్ పరికరాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థవ్యాప్తంగా అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ డెడికేటెడ్ డ్రైవ్ -- స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ-వేస్ట్ సేకరణ, తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం ఎన్. రాధాకృష్ణ కార్యాలయ పరిసరాల్లో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రికల్ స్పేర్ పార్ట్స్, మానిటర్లు, కీబోర్డులు, మౌస్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వయంగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ సేకరణ డబ్బాలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ద్వారా పర్యావరణానికి కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. కార్యాలయాల్లోనే కాకుండా ఇళ్లలోనూ పనికిరాని పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, వైర్లు, స్విచ్‌లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా, నిర్దేశిత విధానాల్లో సేకరించి సరైన పద్ధతిలో డిస్పోజ్ చేయాలని సూచించారు. సింగరేణి కార్యాలయాలు, గనుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భూగర్భ, వాతావరణ కాలుష్యానికి కారణమయ్యే ఈ-వ్యర్థాల నిర్వహణపై అధికారులు, ఉద్యోగులు అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని, పర్యావరణ పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జి.ఎల్. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, ఏరియా ఈ అండ్ ఎం ఏజీఎం బాలాజీ భగవతీ జా, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, డీజీఎం (సర్వే) బుఖ్యా దేశాయి, ఐటీ డిప్యూటీ మేనేజర్ రవి, పర్చేస్ అధికారి బాబు, ఏరియా అటవీ శాఖ అధికారి నవీన్‌తో పాటు జీఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరోసారి చేయూత పింఛన్లు సర్వే

తాండూరు,అక్టోబర్09,స్వతదీపిక ఉదయం :

దసరా కానుకగా చేయూత పథకం కింద చేయూత పింఛన్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఇప్పటికే స్వీకరించారు. మొదటి దశలో కేవలం వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులతో పాటు ఫైలేరియా, డయాలసిస్ బాధితులకు మాత్రమే కొత్త



పింఛన్లు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.వీరి దరఖాస్తులను మాత్రమే ఆన్‌లైన్ చేయడంతో వాటిని మండలస్థాయి అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విచారణను పూర్తి చేశారు. తాండూరు మండలంలో శుక్రవారం మరోసారి జిల్లా అధికారులు డిపిఎం అన్నాజీ, ఏపీఎం రాజ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, కార్యదర్శి రమాదేవితో కలిసి దరఖాస్తు దారుల ఇంటింటికి తిరిగి వెరిఫికేషన్ చేశారు. ప్రభుత్వం దసరా పండుగ కానుకగా అర్హులైన పేదలకు నూతన పింఛన్లు అందించేందుకు వేగంగా చర్యలు తీసుకుంటోంది. క్షేత్రస్థాయిలో పూర్తి పారదర్శకతతో దరఖాస్తుల విచారణ పూర్తి చేసి, ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకుండా లబ్ధిదారులను ఎంపిక చేస్తోంది. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టి, భాసటగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పండుగ వెలుగుల్లో ప్రతీ పేద కుటుంబం సంతోషంగా ఉండాలనే సత్సంకల్పంతో ఈ పింఛన్ల ప్రక్రియను శరవేగంగా కొలిక్కి తెచ్చింది. దసరాకు ముందు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని చూస్తోంది.

కోల్ ఇండియాలో సింగరేణి సత్తా చాటాలి
..జిఎం ఎం శ్రీరమేష్

బెల్లంపల్లి,సత్యదీపిక ఉదయం : ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో పతకాలు సాధించి సింగరేణి సంస్థ సత్తా చాటాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీరమేష్ అన్నారు.శుక్రవారం బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని సీఈర్ క్లబ్ ఆవరణలో కంపనీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్, బాడి బిల్డింగ్ పోటీల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.పోటీలో కొత్తగూడెం ఏరియా ఉద్యోగి రామకృష్ణ మిస్టర్ సింగరేణిగా, బూపాలపల్లి ఏరియా శ్రీనివాస్ రెడ్డి స్ట్రాంగ్ మ్యాన్‌గా, మణుగూర్ ఏరియా కు అనిల్ బెస్ట్ వెయిట్ లిఫ్టర్‌గా, బూపాలపల్లి ఏరియా అనూష స్ట్రాంగ్ ఉమెన్‌గా ఎంపికయ్యారు. కోల్ ఇండియాకు ఎంపికైన ఉద్యోగ క్రీడాకారులను జిఎం సన్మానించారు. రేఫరీలు , నిర్వాహకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు ఉజ్వల్ కుమార్ బెహేర, డిజిఎం పర్సనల్ డి కిరణ్ బాబు, ఎస్ ఓ టూ జీఎం స్వామి రాజు, ఫైనాన్స్ మేనేజర్ మామిడి రవికుమార్ , గౌరవ కార్యదర్శి డి ప్రశాంత్, సీనియర్ స్పోర్ట్స్ సుపర్వైసర్ నరేందర్ రెడ్డి , స్పోర్ట్స్ సూపర్వైసర్ లు చాట్ల అశోక్,పర్ష శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్ బాబు, జనరల్ క్యాప్టెన్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

